

మన్యంకొండలో గరుడవాహన సేవ నిర్వహిస్తున్న భక్తులు,పురోహితులు



మన్యంకొండలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# వెంకటరమణ గోవిందా.. గోవిందా..!

- నిండుపౌర్ణమి వెన్నెల్లో ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- గరుడవాహనంపై తేరుమైదానం వరకు స్వామివారి భారిసేవ
- కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



రథంపై నుండి స్వామివారి హారతిని చూయిస్తున్న మంత్రి

**దేవరకద్ర,ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం సోమవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్రఘట్టానికి జిల్లా నుండే గాక వివిధ రాష్ట్రాలనుండి కొన్ని వేల మంది భక్తులు మన్యంకొండకు తరలివచ్చారు. దాదాపు లక్షమంది భక్తులు ఈ ఉత్సవానికి వచ్చారని దేవస్థానం అధికారుల అంచనా.దీంతో దేవస్థానం భక్తజనసందోహంతో పులకించిపోయింది. దీంతో మన్యంకొండ గిరులు హరినామశ్చరణతో మారుమొగిపోయాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు గతనెల 31న అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులోని ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**గరుడవాహనంపై తేరుమైదానం వరకు స్వామివారి భారిసేవ..**

రథోత్సవం సందర్భంగా స్వామివారిని మెట్లమార్గం గూండా శోహాయమానంగా అలంకరించిన గరుఢవాహనంపై స్వామివారిని తేరుమైదానానికి పెద్దఊరేగింపుతో తీసుకవచ్చారు.కాడగాల వెలుతురు,మిరుమిట్లు గొలిపే టపాసుల మద్య స్వామివారిని భ్యాండు,సన్నాయివాయిద్యాల మద్య హరినామస్మరనల మద్య తేరుమైదానానికి తీసుకవచ్చారు. అనంతరం వివిధ రకాలపూలు,రంగురంగు విధ్యుత్‌బల్బులతో సర్వాంగసుందరంగా అలంకరించిన రథంపై ఉంచి రథోత్సవాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆలయసాంప్రదాయం ప్రకారం ముందుగా రథం ముందు కుంభం పోసి ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవానికి శ్రీకారం చుట్టారు.పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ, సన్నాయివాయిద్యాల మద్య ఈ రథోత్సవాన్ని ముందుకు కదిలింది. జిల్లా నలుమూలలనుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. దీంతో దేవస్థానం పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి.ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు.

**హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్..**

మన్యంకొండలో జరిగిన రథోత్సవానికి జిల్లా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. రథోత్సవం ప్రారంభానికి ముందు స్వామివారి మహామంగళ హారతిని మంత్రి స్వయంగా దర్శనం కోసం భక్తులకు చూయించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. మంత్రి వెంట జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రథంపై ఊరేగుతూ భక్తకోటికి స్వామివారి దర్శనం..**

రథోత్సవం సందర్బంగా సర్ణాభరణ అలంరణలో స్వామివారు రథంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా స్వామివారిని వివిధ బంగారు ఆభరణాలు,గులాబిపూలమాలల మద్య మెరసిపోయారు. ఈ నయనానందకర సుందరదృశ్యాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకించి పోయారు. ఈ సందర్బంగా భక్తులు చేసిన దైవనామస్మరణతో మన్యంకొండ తేరుమైదానం మారుమొగింది.అనంతరం స్వామి వారిని మళ్ళి గరుఢవాహనంపై గర్బగుడిలోకి తీసుకెళ్ళి అక్కడ వివిద పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.వివిద ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు 3కిలో మీటర్ల మేర ఉన్న ఘాటురోడ్డు గూండా నడచుకొంటూ,వివిద వాహనాలలో కొండ పైకి చేరుకొన్నారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులతో పాటు ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు..**

మన్యంకొండ రథోత్సవం సందర్బంగా దేవస్థానానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రతీపాత్రమైన దాసంగాలను సమర్పించారు. కొంతమంది తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. కొంత మంది భక్తులు మొక్కుబడి ప్రకారం దేవస్థానానికి ఆవుదూడలను అందజేశారు. దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు చేసి ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులుతీరారు. దీంతో దేవస్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. దేవస్థానం దిగువకొండ,తేరుమైదానం,కోనేరు ప్రాంతాలలో భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. ఉత్సవాల సందర్బంగా మన్యంకొండలో వివిధ రకాల దుకాణాలు వెలిశాయి.



కోనేరులో భక్తుల పుణ్యస్నానాలు



దర్శనానికి బారులు తీరిన భక్తులు



దాసంగం కోసం తీపివంటలు చేస్తున్న దృశ్యం

## డీటీసీ సందర్శించిన ఎస్పీ



డీటీసీ ఆవరణలో వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త :** జడ్చర్ల మండల కేంద్రం సమీపంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని జిల్లా ట్రైనింగ్ సెంటర్(డీటీసీ)ను ఎస్పీ కే నరసింహ సోమవారం సందర్శించారు. డీటీసీలో వసతులు, క్లాస్‌రూమ్స్, వంట గదులు, డైనింగ్ హాల్, గ్రౌండ్ ఇతర వసతులను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న సదుపాయాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీటీసీ ఇన్‌స్పెక్టర్ రమేశ్‌బాబు, సిబ్బంది అక్కడి పరిస్థితులను ఎస్పీకి వివరించారు. ఎస్పీ వెంట ఏఎస్పీ రాములు, డీఎస్పీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గుడికి రూ.లక్ష ఆర్థికసాయం



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీపీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలోని జక్కవారి బీరప్ప స్వామి ఆలయ మండప నిర్మాణానికి ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈమేరకు సోమవారం గ్రామంలోని గుడి కుల పెద్దలకు రూ.లక్షను అందజేసినట్లు తెలిపారు.

కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, డైరెక్టర్ రాంరెడ్డి, పెద్ద బీరప్ప, భాస్కర్ రెడ్డి, జక్క చిన్న బీరయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గార్లపహాడ్‌ను మండలం చేయాలి

**కలెక్టర్‌కు వినతి అందజేసిన మండల సాధన కమిటీ**



కలెక్టర్‌కు వినతి అందజేస్తున్న గార్లపాడ్ మండల సాధన సమితి సభ్యులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త :** కోయిలకొండ మండలం ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద మండలం అని, పరిపాలన సౌలభ్యం కోసం మండలాలుగా విభజించబడ్డాయి కానీ, 44 గ్రామపంచాయతీలు గల మండలంలో 16గ్రామాలకు మండలం ఏర్పాటు చేయాలని గార్లపాడ్ మండల సాధన సమితి సభ్యులు కలెక్టర్ జి రవిని కోరారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గత 15రోజులుగా గార్లపాడు గేటు వద్ద రిలే దీక్షలు చేస్తున్న అధికారులు ఎవరూ -మిగతా2లో..

## ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి..

### వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలి...

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన పోడు భూమి రైతులకు పోడు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పోడు పట్టాలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎఫ్ఆర్‌సీ కమిటీ నుంచి ఎస్.డీ.ఎల్ కమిటీకి సిఫారసు చేసిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా సందేహాలు వస్తే సంబంధిత పంచాయతీ సెక్రటరిలను పిలిపించుకొని, ఇంకా అదనంగా ఏమైనా ఆధారాలు కావాలంటే వెంటనే తెప్పించుకొని న్యాయం జరిగే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా నిబంధనల అనుసారం అటవీని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎక్కువ మందికి లాభం చేకూర్చే విధంగా చూడాలని, మళ్లీ పోడుకు అవకాశం లేకుండా అటవీ ప్రాంతాన్ని కాపాడే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న అర్హులకు పోడు పట్టాలు ఇచ్చి మళ్లీ అటవీ జోలికి వెళ్లకుండా రాబోవు రోజుల్లో అటవీకి ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన నిబంధనల మేరకు పోడు భూములకు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు పట్టాలు ఇవ్వాలని, ఎప్పుడు ఆదేశాలు వచ్చిన ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, డీ.ఎఫ్.ఓ రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఆర్డీఓలు నాగలక్ష్మి, పాండునాయక్, హన్మనాయక్, రాజేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## లోన్ ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు..

### గుప్త నిధులు తీయించి ఇస్తానని, దొంగ బాబాలతో పూజలు చేయిస్తానని మోసాలు..

**వనపర్తి క్రైమ్,ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** లోన్ ఇప్పిస్తానని చెప్పి మోసాలకు పాల్పడుతున్న నిందితుడిని వనపర్తి జిల్లా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడి వివరాలు ఇలా.. పొదిలి సుధాకర్ అలియాస్ శివ నాయుడు (37) తెనాలి ప్రస్తుతం నెల్లూరు టౌన్ లో నివాసం ఉంటున్నాడు. ఇతను హైదరాబాద్ లో సినీ ఫీల్డ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తూ ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో చిత్తూరు, నెల్లూరు ఇతర ప్రాంతాలలో అమాయకులను గుప్తనిధులు తీయించి ఇస్తానని దొంగ బాబాలతో పూజలు చేయిస్తానని డబ్బులు తీసుకోని మోసం చేసేవారు. ఇదేక్రమంలో చిత్తూరు జిల్లాలో గుప్తనిధులు తవ్వుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు అయిన తరువాత అవి మానేసి బెంగుళూరులో ఫేక్ కంపెనీ అయినా ఏఎంపీ క్యాపిటల్ ఇండియా నిర్వహిస్తున్నారు. అజిత్, పురుషోత్తం, వినోద్ కుమార్, రాజశేఖర్, నాగరాజు లతో కలిసి పనిచేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇతను దీనితో పాటు తక్కువ ధరకు గోల్డ్ ఇప్పిస్తానని కూడా మోసాలు చేసేవారు. ఇదే క్రమంలో వనపర్తికి చెందిన సోహెల్ అనే వ్యక్తికి ఐచర్ ట్రాక్టర్ షోరూమ్ లో ఇతను బిజినెస్ పెంచుకోవడానికి లోను గురించి ప్రయత్నం చేస్తున్నారని క్రమంలో ఇతనికి గుంటూరు కి చెందిన బర్కతుల్లా అనే వ్యక్తి సోహెల్ కి ట్రాక్టర్ బేరింగ్స్ సప్లై చేసేవారు. ఇతను సోహెల్ తో నీకు ఏద్దైనా లోను కావాలంటే నాకు తెలిసిన వ్యక్తులు గుంటూరు జిల్లా చిలుకుటూరిపేట లో ఉన్నారని వారు నీకు లోను ఇప్పస్తానని రాజు అనే వ్యక్తి ని అతని ద్వారా వరప్రసాద్ అనే వ్యక్తులను పరిచయం చేసారు. ఈ ముగ్గురు కలిసి సోహెల్ కి శివ నాయుడు అలియాస్ పొడిలి సుధాకర్ సోహెల్ ని కాంటాక్ట్ అయి మాది ఏఎంపీ క్యాపిటల్ ఇండియా బెంగుళూరులో ఉంది అక్కడ నీకు ఎంతైన లోను ఇస్తారని మధ్యపెట్టి రాజు వరప్రసాద్ అతన్ని సోహెల్ ని బెంగూళూరుకు తీసుకెళ్లి అక్కడ బోగస్ కంపెనీ అయిన ఏపీఎం క్యాపిటల్ ఇండియా ను నిర్వహిస్తున్న అజిత్, పురుషోత్తం, వినోద్ కుమార్, రాజశేఖర్, నాగరాజు అనే వ్యక్తులను పరిచయం చేసారు. వారు సోహెల్ తో నీకు బిజినెస్ గురించి రూ.25కోట్లు లోన్ ఇస్తాము కానీ మీరు ముందుగా రూ.25లక్షల వడ్డీ చెల్లించాలని చెప్పి సోహెల్ రూ.25లక్షలు డీడీ ద్వారా ఇచ్చాడు. దాని తరువాత ఇప్పుడు అరెస్టు అయిన పొదిలి సుధాకర్, నాగరాజు లు వనపర్తి కి సోహెల్ బెంగూళూరుకు వెళ్లి చూడగా అక్కడ ఆ కంపెనీ ఎత్తి వేసారని తెలిపి మోసపోయానని తెలుసుకోని మాకు కంప్లెయింట్ ఇవ్వగా మేము కేసు నమోదు చేసుకోని ఈ కేసులో సోమవారం మేము శివ నాయుడు పొదిలి సుధాకర్ ను అరెస్టు చేసి అతని దగ్గర కమీషన్ గా తీసుకున్న రూ.4లక్షల గానుఅతని ఖర్చు చేయగా మిగిలిన రెండు లక్షల 98వేల రూ. రికవరి చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.అ యితే ఏటీఎం క్యాపిటల్ అనేది మల్టీ నేషనల్ కంపెనీ అనేది మోసం కంపెనీ అనేది మోసపూరిత కంపెనీ కావున ఇలాంటి కంపెనీల చేత మోసపోయిన వాళ్లు ఎవరైనా ఉంటే వనపర్తి పోలీసులను ఆశ్రయించి న్యాయం పొందాలని వనపర్తి పోలీసులు తెలిపారు.

ఈ కేసు చేదనలో సీసీఎస్ సీఐ శ్రీనివాస చారి, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, సీసీఎస్ఎస్ఐ హృషికేశ్, వనపర్తి పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి, ఏఎస్ఐ ఎస్ఎమ్ భాష, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, సీసీఎస్ కానిస్టేబుళ్లు సమరసింహారెడ్డి, ఐటీ కోర్ కానిస్టేబుల్ మురళి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



నిందితులను పట్టుకొని మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీసీఎస్ సీఐ శ్రీనివాసాచారి

## తెలంగాణ తిరుపతిగా మన్యంకొండ..!

### -రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ -మన్యంకొండలో మంత్రి ప్రత్యేక పూజలు

**దేవరకద్ర,ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** జిల్లాలోని మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మన్యంకొండ తేరుమైదానం వద్ద సోమవారం తెల్లవారుజామున జరగిన స్వామివారి రథోత్సవానికి హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద కొన్ని లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాతనే జిల్లాలోని దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. గతంలో ఏ ఒక్క దేవాలయానికి ప్రధాన్యత లేకుండ ఉండేదన్నారు.కాని తెలంగాణ వచ్చిన తరువాత తెలంగాణలోని సమ్మక్క సారక్క, యాదాద్రి,వేములవాడ,మన్యంకొండ దేవస్థానాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామన్నారు. వచ్చే ఏడాది తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి రోప్‌వే మన్యంకొండ వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆశిసు ్సలతో ఈ పనులను సాధ్యమైనంత త్వరగా చేపడుతామన్నారు. అందరూ సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో,మంచి విధ్యావంతులు,ధనవంతులు కావాలని,పేదరికం పోవాలని ఆ దేవుడిని మనసార కోరుకొంటున్నానన్నారు. బ్రహ్మోత్సవాల సందర్బంగా మన్యంకొండ దేవస్థానానికి వచ్చే భక్తులు ఖచ్చితంగా పారిశుధ్యం పాటించాలన్నారు. ఆలయ నియమ నిబందనలు కూడ పాటించాలన్నారు. భక్తి శ్రద్దలతో దేవుడిని దర్శించుకోవాలన్నారు. ఈ సందర్బంగా మన్యంకొండ దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానానికి వచ్చిన మంత్రికి చైర్మెన్,దేవస్థానం అధికారులు,పాలకమండలి సభ్యులు,పురోహితులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. మంత్రి పై పురోహితులు అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మెన్ రాజేశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




మన్యంకొండలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యం..

### - స్వరాష్ట్రంలో విద్యావ్యవస్థకు మహర్దశ - ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** సర్కార్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనతోపాటు కార్పొరేట్ స్థాయి విద్యనందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఆవరణలో అదనపు గదులు నిర్మించి పాఠశాలను ఆధునీకరించారు. ఈమేరకు ఎమ్మెల్యే ఆల సోమవారం ప్రారంభించి మాట్లాడారు. స్వరాష్ట్రంలో విద్య వ్యవస్థలో సమూల మార్పులు చెందాయన్నారు. తెలంగాణలో సర్కార్ బడులకు మహర్దశ చేకూరిందన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకుంటున్నదన్నారు. గురుకులాలతో కేజీ టు పీజీ విద్య అందుతున్నదన్నారు. అనంతరం గ్రామంలో రూ.20లక్షలతో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి, రూ.10లక్షలతో సీసీ శంకుస్థాపన చేశారు. అంతకముందు భూత్పూర్ మండలంలోని కొత్త మొల్గర గ్రామంలో రూ.20లక్షలతో నూతన పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. పాత మొల్గరతో రూ.8లక్షల విలువ చేసే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



వెల్కిచర్లలో నూతన గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల



నూతన పంచాయతీ భవన నిర్మాణానికి, ఎమ్మెల్యే శంకుస్థాపన

## పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు మెటిరియల్స్ బహుకరణ



**కల్వకుర్తి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థుల కోసం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెటిరియల్స్‌ను సమకూర్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సెక్రటరి, కల్వకుర్తి గ్రంథాలయ లైబ్రరియన్‌ల సమక్షంలో మిత్ర ఫౌండేషన్ సమకూర్చిన మెటిరీయల్‌ను అందించారు. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత మెటిరీయల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువతకు 3,4 నెలల పాటు కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభం...



**కల్వకుర్తి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని వార్డు నెం.21 ఇందిరనగర్‌లో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం సోమవారం సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ ఇందిరనగర్‌లో మురుగు కాల్వలు సరిగ్గా లేనందున ప్రజలు వాడుతున్న మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయాన్ని వార్డు కౌన్సిలర్ తెలియజేయడంతో కాలనీ అభివృద్ధికై రూ.10లక్షలు వెచ్చించి సీసీ డ్రైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కమీషనర్ ఆశ్రిత్‌కుమార్, ఏఈ శివకృష్ణ, శ్రీనివాస్, శేఖర్, ఓం ప్రకాష్, సూరి, శేఖర్‌రెడ్డి, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్టడీమెటేరియల్ పంపిణీ



**దేవరకద్ర, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం డోకూర్‌కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం పదవతరగతి విద్యార్థులకు బీఆర్‌ఎస్ నాయకులు స్టడీమెటేరియల్(ఆల్‌ఇన్‌వన్) పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం స్వర్గీయ ఆల రఘుపతిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వీటిని విధ్యార్థులకు పంపిణీ చేశారు. మారిన పరీక్షపేపర్లను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆల ప్రత్యేకంగా పదవ తరగతి విధ్యార్థులకోసం ఈ స్టడీమెటేరియల్(ఆల్‌ఇన్‌వన్) తయారు చేయించారు. పాఠశాలలోని దాదాపు 41 మంది విధ్యార్థులకు ఈ స్టడీమెటేరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## జనరంజకమైన బడ్జెట్...

### వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్..



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ అత్యంత ప్రజామోదయోగ్యమైన బడ్జెట్ గా జనరంజకమైనటువంటి మానవునికి కావాలసిన ప్రధాన ప్రజారోగ్యం విద్య వ్యవస్థకు అత్యధిక నిధులు కేటాయించి భారతదేశానికే తెలంగాణ ప్రభుత్వం దిక్సూచిగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదని వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వ్యవసాయదారుల రుణమాఫీ రూ.30వేల నుండి 1లక్ష లోపు గల రుణాలను మాఫీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం రైతాంగం యొక్క కళ్లలో ఆనందం చూడడమే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి ఇందులో ఉందని అన్నారు. అత్యంత వేగంగా పట్టణీకరణ వ్యవస్థ పెరుగుతున్న సందర్భంలో మున్సిపాలిటీలకు పెద్దఎత్తున నిధులు కేటాయించడం పట్ల నా సంపూర్ణ హర్షం వ్యక్తం చేస్తున్నాని అన్నారు. ఇంత గొప్ప బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, హరీష్ రావుకి, కేటీఆర్ కి, మంత్రి నిరంజన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాసాని కౌసల్యకు తెలుగుదేశం పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బి.రాములు నివాళి..



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ని సోమవారం టీడీపీ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు పరామర్శించారు. బాచుపల్లిలోని ఆయన స్వగృహంలో దివంగత కాసాని కౌసల్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకులు జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు బి.రాములు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు రాజు నాయక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌడ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, వనపర్తి పట్టణ తెలుగు యువత నాయకులు ఎం.బాలు నాయుడు తదితరులు ఉన్నారు.

## గార్లపహాడ్‌ను మండలం చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

స్పందించకపోవడంతో నేరుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వచ్చినట్లు తెలిపారు. ఈమేరకు స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ కమిటీ వేసి నివేదిక ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల సాధన కమిటీ జేఏసీ కన్వీనర్ రామునాయక్, కోకన్వీనర్ వెంకట్రామారెడ్డి, సభ్యులు నాగయ్య, వెంకటేశ్, రాజు, యాదిరెడ్డి, రమేశ్, పతంగి పాల్గొన్నారు.

వెంకటరమణ

గోవిందా.. గోవిందా..!







## కన్నుల పండువగా పార్వతీ పరమేశ్వర వీరభద్రేశ్వరస్వామి కళ్యాణోత్సవం

- అగ్నిగుండంలో నడిచి భక్తి భావాన్ని చాటుకున్న భక్తులు
- హాజరైన ఆచారి, రాఘవేందర్‌రెడ్డి, భూపతిరెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త: అయ్యబావి వీరభద్రేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు గత 3 రోజుల నుంచి కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు అగ్నిగుండంలో ఓం నమ శివాయ, వీరభద్ర జపనామస్మరణ చేస్తూ అగ్నిగుండంలో నడిచి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఉదయం 10 గంటలకు పార్వతీ పరమేశ్వర వీరభ ద్రేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆదివారం రాత్రి వీరభద్రేశ్వరస్వామికి నందికోళ్ల సేవ, వీరశైవపురంతులచే విన్యాసాలు, భజనలతో ఊరేగింపు కార్యక్రమంతో గ్రామంలో భక్తి భావం పులకించింది. కళ్యాణోత్సవానికి బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్‌ఆర్‌ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి,



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆచారి, తదితరులు

బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిని వేద పండితులు ఆశీర్వదించి శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

కార్యక్రమలో నాయకులు చిందం కృష్ణయ్య, శేఖర్‌రెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, తాటికొండ కృష్ణారెడ్డి, గన్నోజు సత్యం, కుమారప్ప, శ్రీనివాసులు, ఉమేష్, రమాచారి, కుమార్ తదితరులు ఉన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో తిరిగి పునరుద్ధంచాలి..

### వాల్మీకి బోయలకు ఇచ్చిన మాటలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకోవాలి..

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాల్మీకి సంఘం ఉమ్మడి కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ ఆదివారం హైదరాబాద్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి బోయ ఆత్మగౌరవ భవనానికి శంకుస్థాపన చేయించిన కేసీఆర్ కి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, మంత్రి శ్రీనివాస్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 6లక్షల జనాభ వాల్మీకి బోయలను ఉన్నారని అన్నారు. వీరిలో విద్యావంతులు 2%, ఉద్యోగులు 1% మిగతా 97% బోయలు సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నారని నిరుపేద బోయ వాల్మీకులు కార్మికులుగా, కర్షకులుగా బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో వెనకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, గతంలో 1956 ముందు వాల్మీకి బోయలు ఎస్టీలుగా ఉన్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ఎస్టీ జాబితా నుండి తొలగించారని ఆయన అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే బోయలను ఎస్టీ జాబితాలో చేర్చారని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న వాల్మీకి బోయలను బీసీ ఏ లోకి చేర్చి బోయలకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయం ముందు వాల్మీకి స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో



సమావేశంలో మాట్లాడుతున్న మండ్ల దేవన్న నాయుడు

నిరాహార దీక్షలు నవంబర్ 10నుండి డిసెంబర్ 10/12/2022 నెల రోజులు దీక్షలు కొనసాగుతున్న సమయంలో సీఎం కేసీఆర్ డిసెంబర్ 4/12/2022 నాడు మరోసారి పాలమూరు బహిరంగ సభలో వాల్మీకి బోయలను వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఎస్టీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపుతానని చెప్పడం జరిగిందని తెలిపారు. ఆ తరువాత వనపర్తి జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష శిబరానికి ఎమ్మెల్యేలు, మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దీక్ష విరమించండి అని చెప్పడం జరిగిందని అన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చే అంశం బాద్యత నేను తీసుకుంటానని పెద్ద మనస్సుతో చెప్పడం జరిగిందని మంత్రి ని గౌరవించి దీక్ష విరమించుకున్నామని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చే అంశానికి ప్రత్యేక వాల్మీకి బోయల స్థితిగతులపై చెల్లప్ప కమీటీ వేయగా నివేదిక సైతం వాల్మీకులను ఎస్టీల్లో చేర్చే అంశంపై జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మరోసారి ఎస్టీ రిజర్వేషన్ బిల్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు గుర్తు చేశారు. జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో ఎస్టీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో పాస్ చేసి కేంద్రానికి పంపుతారని రూ.6లక్షల వాల్మీకి బోయలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎస్టీ రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపితే సీఎం కేసీఆర్ ను దేవుడిలా కొలుస్తామని, కేసీఆర్ వెంట వాల్మీకి బోయలు ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం యువ నాయకులు బుసిరెడ్డిస్వామి, అరవింద్ నాయుడు, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం సామాన్యుల నడ్డి విరుస్తుంది..

### జాతీయ బ్యాంకుల బలవంతపు పెట్టుబడులపై పార్లమెంటులో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలి..
### వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్యాంకు ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వ సంస్థలను అంబనీ, ఆదానీ కి కట్టబెట్ట విధంగా వ్యవహరిస్తున్నాడు. తన ప్రాణ స్నేహితుడికి సాయం చేయాలని ఉద్దేశంతో మోదీ ప్రభు త్వం ఆదానీ గ్రూప్ సంస్థలో ఎల్ఐసీ, ఎస్‌బీఐ ఇతర ప్రభుత్వ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడి పెట్టేలా చేసిందని అన్నారు. 39 కోట్ల ప్రజల ఎల్ఐసీ పెట్టుబడిదారుల మ్యూచువల్ ఫండ్ మీద రూ.33060 వేల కోట్ల నష్టం భారం పడిందని ఎస్‌బీఐ, ఇతర బ్యాంకులను ఆదాని గ్రూప్ రూ.80వేల కోట్లు బకాయి పడిందని



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

దీనివల్ల 45కోట్ల మంది ఎస్‌బీఐ ఖాతాదారులు ఈభారం పడనుందని కేంద్ర తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల సామాన్యుడి నడ్డి విరిగి పెనుభారం పడుతుందని అన్నారు. హిండెన్ బర్గ్ రీపోర్ట్ ప్రకారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేదా జాయింట్ పార్లమెంటరీ కమిటీ జేపీసీ విచారణ కింద నిష్పాక్షిక దర్యాప్తు చేయాలని ఎల్ఐసీ ఎస్‌బీఐ, ఇతర జాతీయ బ్యాంకుల బలవంతపు పెట్టుబడులపై పారల్లమెంట్ లో చర్చించి పెట్టుబడి పెట్టిన ప్రజల రక్షణకు తగిన చర్యల తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు యాదయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబ, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, ఎన్ఎస్‌యేఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, వనపర్తి బీసీ పట్టణ అధ్యక్షులు మన్నెంకొండ, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్, వనపర్తి ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్లయ్య, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్షయ్, ఎన్ఎస్‌యువై మండల అధ్యక్షులు చరణ్, అబుద్దల్లా, పెబ్బేరు మండల అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, నాగరాజు, పెంటయ్య, పెద్దమందడి అధ్యక్షులు పెంటయ్య, రాము తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర

**కల్వకుర్తి, ఫిబ్రవరి06 ప్రభాతవార్త:** ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడు లేనటువంటి, ఎప్పుడు చూడని కనీ, విని ఎరుగని విధంగా రాహుల్‌గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడో పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయుటటువంటి యాత్ర అని పేర్కొన్నారు. దేశంలో విభజించి పాలించే ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరితో ప్రేమ, స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి జీవించి దేశ ప్రజలందరు ఏకతాటిపై నడవాలని రాహుల్‌గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. భారత్ జోడో పాదయాత్ర యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసేలా హాత్ సే హాత్ జోడో అభియాన్ అని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తెలియ జేసేలా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్య దర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుడుముల చంద్రకాంత్‌రెడ్డి, కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు అనిల్‌గౌడ్, కార్యదర్శి జంగయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు, ప్రధాన కార్యదర్శి బండి సుదర్శన్, బీసీ సెల్ అధ్యక్షులు గోపాల్, సైదులుయాదవ్, మైనార్టీ అధ్యక్షులు మైమూద్, నాయకులు వంశీ, శ్రీహరి, అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, సుధాకర్, రవి, పాండు, భరత్, స్వామి, ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**వెల్దండ, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని స్థానిక బ్రహ్మగిరి దేవాలయంలో సోమవారం జర్నలిస్టులు సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తిర్మన్‌దాస్ నాగరాజుగౌడ్, గౌరవ అధ్యక్షులుగా జక్కుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులుగా వై.పురుషోత్తంరెడ్డి, నెంట తంబాలు, మిర్యాల రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా పూరి రమేష్, కోశాధికారిగా నూకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసులు, వసంత పు రవీందర్‌యాదవ్, సహాయ కార్యదర్శులుగా వెల్దండ రామకృష్ణాచారి, ఎం.మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా మట్ట కరుణాకర్‌గౌడ్, గంగాధారి మల్లేష్‌లను ఎన్నుకున్నారు.

## పెబ్బేరు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జగదీశ్ రెడ్డి..



**పెబ్బేరు, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** పెబ్బేరు ఎస్‌గా జగదీశ్ రెడ్డి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసి స్పెషల్ బ్రాంచ్ కి వనపర్తి జిల్లా కేంద్రానికి ఎస్ఐ రామస్వామి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నారాయణపేట జిల్లాలో ఎస్ఐగా పనిచేసిన జగదీశ్ రెడ్డి బదిలీపై పెబ్బేరు కు వచ్చారు.

## అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరుతో పాటు స్థలం ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలను అందించాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఎపీ మల్లయ్య, ఆంజనేయులు, బాలస్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 8 సంవత్సరాల కాలంలో కేవలం కొద్ది మందికి మాత్రమే డబుల్ బెడ్‌రూమ్స్ ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్‌రూమ్స్ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికి డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు అందించాలన్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్స్‌ను పేదలకు అందించి ఆదుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులు అందరితో వ్యక్తిగత ధరఖాస్తులు ఆర్డీఓ అధికారులకు అందించారు. కార్యక్రమంలో ఐక్య వేదిక సంఘాల నాయకులు జగన్, బాల్‌రెడ్డి, శ్రీనివాసులు, కుర్మయ్య, భాగ్యలక్ష్మి, మంతయ్య, ఆంజనేయులు, నాగయ్య, వెంకటమ్మ, రాములు, తిరుపతమ్మ, దుర్గయ్య తదితరులు ఉన్నారు.



ఆర్డీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

## కౌకుంట్లలో ఘనంగా ద్వాదశజ్యోతిర్లింగాల శివమహాపడిపూజ

### -వైభవంగా శివలింగానికి పంచామృతాభిషేకం

**దేవరకద్ర, ఫిబ్రవరి 06 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఘనంగా ద్వాదశజ్యోతిర్లింగాల శివమహాపడిపూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక శివాలయం వద్ద ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మఠం సూరేశ్‌స్వామి అధ్వర్యంలో శివలింగానికి పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రం, నమకం, చమకంలతో మహాన్యాస అభిషేకం నిర్వహించారు. గణపతిపూజ, పార్వతిదేవి, గౌరిపూజలను నిర్వహించారు. గ్రామ దేవతలకు కాయకర్పూర పూజ నిర్వహించారు. లింగాష్ఠకం, శివాష్టకం, బిల్వాష్ఠకం, శరణుగోశ తదితర పూజలు నిర్వహించారు. అలాగే శివస్వాములకు భిక్ష కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజకు సంబందించి పూజదాత, సామగ్రిధాత, అన్నదాత వెంకటేశ్వర్‌రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యమ్రంలో కౌకుంట్ల, గోపన్‌పల్లి, రాజోళి, ఇస్రంపల్లి, వెంకంపల్లి, దాసర్‌పల్లి గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది శివస్వాములతో పాటు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కౌకుంట్లలో శివమహాపడిపూజను నిర్వహిస్తున్న దృశ్యం

# నకిలీ ఆధార్ కార్డు మోసాలకు చెక్ పెట్టాలి

## ■ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** డూప్లికేట్ ఆధార్ కార్డు ద్వారా నిర్వహించే మోసాలను అరికట్టేందుకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీకి కలెక్టర్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల లబ్ధికై జన్మ తేదిని ఇష్టానుసారం మార్చడం, డూప్లికేట్ ఆధార్ కార్డులు సృష్టించడం వంటివి చోటు చేసుకుంటున్నాయని, వీటి పట్ల కఠినంగా వ్యవహరించాలని సభ్యులను ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో పుట్టిన బిడ్డకు అక్కడే ఆధార్ కార్డు జారీ చేసే విధంగా ఏర్పాట్లు ఉంటాయని, ప్రైవేటు ఆసుపత్రిలో పుట్టిన పిల్లలకు బర్త్ రిజిస్ట్రేషన్ నెంబరు ఆధారంగా బయట చేయించుకోవచ్చునన్నారు. 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు బయోమెట్రిక్ ఉండవు కాబట్టి 5 సంవత్సరాల తర్వాత పిల్లలకు పాఠశాలల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి అప్‌డేషన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని డీ.ఈ.ఓను ఆదేశించారు. అన్ని ఆధార్ సెంటర్లు ప్రభుత్వ స్థలాల్లోనే ఉండే విధంగాచూడాలని ఆదేశించారు.తెల్కపల్లి,తాడూర్ మంలాల్లో ఆధార్ సెంటర్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ.డి.యంను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఈఓ గోవిందరాజులు, డీఎస్పీ మోహన్, డిడబ్ల్యూఓ వెంకటలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్, పోస్టల్ డిపార్ట్‌మెంట్, ఈ.డి.యం, కలెక్టరేట్ మీ సేవా సెక్షన్ సూపరింటెండెంట్ బాల్‌రాజు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# పోడు భూముల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలి : జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అర్హులైన పోడు భూమి రైతులకు పోడు పట్టాలు ఇచ్చేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పోడు పట్టాలపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎఫ్ఆర్‌సీ కమిటీ నుంచి ఎస్.డీ.ఎల్ కమిటీకి సిఫారసు చేసిన ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏమైనా సందేహాలు వస్తే సంబంధిత పంచాయతీ సెక్రటరిలను పిలిపించుకొని, ఇంకా అదనంగా ఏమైనా ఆధారాలు కావాలంటే వెంటనే తెప్పించుకొని న్యాయం జరిగే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా నిబంధనల అనుసారం అటవీని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎక్కువ మందికి లాభం చేకూర్చే విధంగా చూడాలని, మళ్లీ పోడుకు అవకాశం లేకుండా అటవీ ప్రాంతాన్ని కాపాడే విధంగా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న అర్హులకు పోడు పట్టాలు ఇచ్చి మళ్లీ అటవీ జోలికి వెళ్లకుండా రాబోవు రోజుల్లో అటవీకి ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన నిబంధనల మేరకు పోడు భూములకు పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు పట్టాలు ఇవ్వాలని, ఎప్పుడు ఆదేశాలు వచ్చిన ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మను చౌదరి, డీ.ఎఫ్.ఓ రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఆర్డీఓలు నాగలక్ష్మి, పాండునాయక్, హన్మనాయక్, రాజేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## షీ టీంతో బాలికలకు భరోసా



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** తెల్కపల్లిలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో షీటీం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ హజరై మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ కళాశాలల్లో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు కస్తూర్భాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, క్యూఆర్ కోడ్ మరియు షీటీంలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి వేధింపులకైన గురవుతున్న బాలికలైన, మహిళలైన షీ టీమ్స్‌ను వినియోగించుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళలు, బాలికలు నిర్భయంగా ముందుకు రండి... వేధింపుల నుంచి బయటపడండి..ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని సూచించారు.షీ టీం వాట్సాప్ నెంబరు 8712657676 లేదా 100కు ఫోన్ చేసిసహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో షీ టీం ఇన్‌చార్జి విజయలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్ సాయిలత, ఉపాధ్యాయురాళ్లు, షీటీం సభ్యులు వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ఊషన్న తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు అందరు ఉపయోగించుకోవాలి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**వీపనగండ్ల,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నడుస్తున్న కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డా.వంశీకృష్ణ అన్నారు. అందులో భాగంగా సోమవారం మొత్తం 152మందికి పరీక్షలు చేయడం జరిగిందని అనంతరం వారికి అద్దాలను కూడా అందజేయడం జరిగిందని వంశీకృష్ణ తెలిపారు. ఇంకా కొద్దిరోజులు మాత్రమే కంటి వెలుగు కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లె, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రాయపల్లిలో శివ జ్యోతిర్లింగ మహాపడి పూజ



మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శివ స్వాములు

**రాజాపూర్,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం రాయపల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయం వద్ద సోమవారం నిర్వహించిన రాయపల్లి శివస్వాముల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ పహాపడి కార్యక్రమం శివనామ స్మరణతో మారుమోగిన రాయపల్లి గ్రామంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శివ స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో అలరించాయి. అనంతరం శివ స్వాములకు మాజీ సర్పంచ్ కిష్టరం సరోజమ్మగౌడ్ కుటుంబం సభ్యులు అన్నదాన కార్యమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వాసుదేవా చారి, ఏఎంసీ డైరెక్టర్ కిష్టరం మల్లేష్‌గౌడ్, సర్పంచ్ గంగాధర్‌గౌడ్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, వెంకట్ రెడ్డి, మల్లేష్‌గౌడ్, మహేష్ గౌడ్, సంజీవ్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, ఉదేష్ గౌడ్, మాధవరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, యాదయ్య, కురవ జంగిలయ్య, సందీప్‌గౌడ్, కురువ భీమయ్య,మల్లేష్ పాటు అధిక సంఖ్యలో స్వాములు భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ పార్టీ నాయకులు

**ఇటిక్యాల,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ప్రజలకు ఆశాజనకం లేని బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జి.మణికుమార్, రాంబాబులు విమర్శించారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టగా బడ్జెట్ పై వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశించిన స్థాయిలో లేదని ఆరోగ్యశ్రీ 1,463 కోట్లు, వైద్య రంగానికి 12,161 కోట్ల నిధులను కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. అదే విధంగా బీసీ, ఎస్టీ సంక్షేమానికి తక్కువ బడ్జెట్ కేటాయించారని జనాభా దామాషా ప్రకారం బీసీ సామాజిక వర్గానికి ఎక్కువ నిధులు కేటాయించారని అదే విధంగా మహిళా వర్సిటీల కొరకు తక్కువగా రూ.100కోట్లు కేటాయించి మహిళా యూనివర్సిటీల ప్రాధాన్యతను తగ్గించడం జరిగిందన్నారు. అదే విధంగా పరిశ్రమల కొరకు కేవలం రూ.4వేల కోట్ల నిధులు కేటాయించాలని ఇది నిరుపేద ప్రజలకు ఉపయోగపడని బడ్జెట్ అని వారు మండిపడ్డారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, బీసన్న తదితరులు ఉన్నారు.

## ఔషద ఏజెన్సీల దుకాణాలపై దాడులు

**గద్వాల టౌన్,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** రసీతులు లేకుండా ఔషద ఏజెన్సీలు ఆర్ఎంపీలకు ఔషదాలు విక్రయించి వారిపై డ్రగ్ అండ్ కాస్మోటిక్ చట్ట ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగింది. గద్వాల్ జిల్లా కేంద్రంలో సోమవారం ఔషద నియంత్రణ పరిపాలన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ఔషద నియంత్రణ అధికారుల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఔషద ఏజెన్సీలు, దుకాణాలు ఎవరైతే నియమ నిబంధనలు ఉల్లంఘించి రసీదులు లేకుండా ఔషదాలు విక్రయించిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ దాడులలో పాల్గొన్న ఔషద నియంత్రణ అధికారుల బృందం మహ్మద్ రఫీ, జోగులాంబ గద్వాల్ జిల్లా రబియా, మహబూబ్‌నగర్ జిల్లా రష్మీ తదితరులు ఉన్నారు.



ఔషద దుకాణాల్లో తనిఖీ చేస్తున్న ఔషద నియంత్రణ అధికారులు

## సామూహిక వివాహ మహోత్సవంపై అవగాహన సదస్సు



సామూహిక వివాహ మహోత్సవ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్‌లో ఫిబ్రవరి 12వ తేదీన ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5వ సారి అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించే సామూహిక వివాహ మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ట్రస్ట్ అధినేత, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ట్రస్ట్ డైరెక్టర్స్ మర్రి జమునరాణి, జక్క రఘునందన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌నియోజకవర్గంలోని ప్రజలందరు కుటుంబ సమేతంగా సామూహిక వివాహాలకు హాజరై 5వ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సామూహిక మహోత్సవంలో ఒకే వేదికపై ఏకమవుతున్న 220 మంది నూతన వధువరులను అష్టశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్ల పాపలతో కలకాలం జీవించాలని వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి మా అతిథ్యాన్ని స్వీకరించి వెళ్లాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా 10వ తేదీన నాగర్ కర్నూల్ జెడ్పీ మైదానంలో నిర్వహించే మెహింది కార్యక్రమం, పసుపు కొట్టే కార్యక్రమం పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం సామూహిక వివాహ మహోత్సవ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పండిత, పీఈటీ జేఏసీ నాయకుల నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న పండిత పీఈటీలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** పీఈటీల అప్గ్రడేషన్ కొరకు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సోమవారం జిల్లా డీఈఓ కార్యాలయం ముందు పండిత, పీఈటీ జేఏసీ జిల్లా నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాసులు, శేఖర్‌బాబు, శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి తెలుగు, హిందీ, పీఈటీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లకార్డులతో వెంటనే అప్గ్రడేషన్ చేపట్టాలని సీఎం ఇచ్చిన హామీని నేరవేర్చాలని నినాదాలు చేస్తూ డీఈఓకు వినతి పత్రం అందించారు. మంగళవారం పండిత పీఈటీ జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పెద్ద మొత్తంలో బతుకమ్మలు ఆడుతూ నిరసన వ్యక్తం చేసే కార్యక్రమం ఉంటుందని,ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా ఉన్న పండిత పీఈటీలు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వానికి సమస్యలనునివేధించడానికి దోహద పడాలని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని 8వ వార్డు సుభాష్ నగర్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కౌన్సిలర్ గోపిరెడ్డి లక్ష్మిరాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, దగ్గరు చూపు, దూరపు చూపు ఉన్న కంటి వెలుగులో పరీక్షలు నిర్వహించుకొని అద్దాలను వాడాలన్నారు.కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం అమలులోకి తేవాలి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపుల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలులోకి తేవాలని తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా ను ఉద్దేశించి మాట్లాడారు. అవినీతి, అక్రమాలు, భూకబ్జాలపై వార్తలు రాసే వర్కింగ్ జర్నలిస్టులపై అక్రమార్కులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు నిత్యం బెదిరింపులకు దాడులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సమాజంలో నెలకొన్న దుర్మార్గమైన కుల వ్యవస్థ మూలంగా మాదిగ జర్నలిస్టుల వివక్షతకు గురవుతున్నారని వాపోయారు. జర్నలిస్టుల రక్షణ కోసం మహారాష్ట్ర ప్రభుత్వం 2017లోనే చట్టాన్ని రూపొందించి అమలు చేస్తుందని అలాంటి చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేసి వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల రక్షణ కోసం ప్రజా ప్రతినిధులు పార్లమెంట్‌లో మాట్లాడాలని కోరారు. అపరిస్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం పోరాడుతుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర గౌరవసలహాదారులు రఘుపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శి అంకగళ్ల కరుణాకర్, రాష్ట్ర కోశాధికారి మాంకాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు వనపర్తి జిల్లా అధ్యక్షులు కాడెపాగు అశోక్, సీనయ్య, గంధం రవి కుమార్, ఈ మీడియా స్టాఫ్ రిపోర్టర్ వనపర్తి నరసింహా, ఉపేందర్, రాములు, సుమన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న జర్నలిస్టులు

# కాంగ్రెస్‌కే సాత్..హాత్ సే జోడో..

## బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలను సాగనంపుదాం!

**అమరచింత,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా అమరచింత మండలంలోని అమరచింత తాండ, తుక్య నాయక్ తాండ, దీప్లా నాయక్ తాండ, చంద్రప్ప తాండా లో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘం కేశం నాగరాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ భారతదేశాన్ని అప్పుల కుప్పగా మార్చి, దేశ సంపదను ఆదాని చేతుల్లో పెట్టిన ప్రధాని మోదీని, బీజేపీ పార్టీని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎంతో త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీని నమ్మకద్రోహం చేసి నీళ్లు, నిధులు, నియామకాలు పేరిట అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్ర ప్రజలను నిండా ముంచారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, బీజేపీ అవినతి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను క్లుప్తంగా వివరిస్తున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసేఅభ్యర్థులను ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి సుపరిపాలనను అందించేందుకు కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, అమరచింత పట్టణ అధ్యక్షులు ఎస్.ఎం.అరణ్ కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హనుమంతు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్యామ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు, శక్తి యాప్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ప్రకాశం, విజయ్, లక్ష్మీకాంత్ రెడ్డి, నాగు నాయక్, చంద్రప్ప తాండా గ్రామ అధ్యక్షులు బద్య నాయక్, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రహ్మోతుల్లా కృష్ణ నాయక్, గోవింద్ నాయక్, ఈశ్వర్ నాయక్, గోవింద్ నాయక్. పాండు నాయక్, సోంలా నాయక్, కృష్ణ నాయక్, రాములు నాయక్, జగదీష్ నాయక్, బద్యనాయక్, రెడ్యా నాయక్, జైపాల్ నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఉచిత న్యాయ సహాయ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఎంతగానో ఉపయోగుతుంది

## ● రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల బుయాన్

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** నిరుపేదలకు ఉచితంగా న్యాయ సహాయం చేసేందుకు ఉచిత న్యాయ సహాయ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ బుయాన్ అన్నారు. సోమవారం ఆయన హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్రంలోని గుర్తించిన 16 జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఫ్రీ లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంను వర్చువల్ పద్ధతి ద్వారా ప్రారంభించారు. ఈనెల 16 జిల్లాలో మహబూబ్‌నగర్ జిల్లా కూడా ఒకటి జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జడ్జ్ ఎస్.ప్రేమావతి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, జిల్లా ఎస్పీ కె.నరసింహ, మొదటి అదనపు స్పెషల్ జడ్జి బి.శ్రీనివాసులు, ఫ్యామిలీ కోర్టు, మూడవ అదనపు స్పెషల్ జిల్లా జడ్జి నీరజ. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.కె.పద్మావతి, లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సంధ్యారాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీదేవి, ఎక్సైజ్‌కోర్ట్ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శిరీష, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనంతరెడ్డి, ప్రభుత్వ న్యాయవాది జి.మనోహర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జనార్ధన్, ఛీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘుపతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ కౌన్సిల్ యోగేశ్వర్ రాజు యాదవ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.



ఉచిత న్యాయ సేవల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## నూతన కలెక్టర్‌ను కలిసిన బీఎస్పీ పార్టీ నాయకులు

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నూతనంగా వచ్చిన సందర్భంగా గంధం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ నెంబర్ గంధం సుమన్ మాదిగ, దళిత పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపక అధ్యక్షులు టీడీపీ గోపాల్‌పేట అధ్యక్షులు తాడిపర్తి మాజీ సర్పంచ్ జోగు శాంతన్న, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు చెన్న రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల పెద్ద కోటయ్య, తాడిపర్తి తెలుగు చెన్నయ్య, మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు డీఎంపీ సంఘం అధ్యక్షులు ఎలిజా, వనపర్తి ఆర్డీఓ, వనపర్తి మున్సిపల్ కమీషనర్ డీఈఓ రవీందర్ కలెక్టర్ సీసీ తిలక్ రెడ్డి పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. వనపర్తి జిల్లా సమస్యలపై సంపూర్ణ అవగాహన చేసుకోని మంచి పరిపాలన అందించాలని ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని కలెక్టర్ కు తెలిపారు. వనపర్తి టౌన్ గాంధీ నగర్ కు చెందిన గంధం చిన్న బాలయ్య సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేశారు కానీ మంచి గుర్తింపు ఇచ్చి ఆయన పేరు మీద స్కూలు పేరు మార్చాలని మంచి కాంక్ష విగ్రహం పెట్టాలని జిల్లా అధికారులకు తెలిపారు.



కలెక్టర్‌ను కలిసి సన్మానిస్తున్న అఖిలపక్ష నాయకులు

# కన్నుల పండుగ శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి మహా రథోత్సవం

● మహారథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



పీఠాధిపతిని సన్మానిస్తున్న దృశ్యం

**గద్వాల టౌన్,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా థేరు మహా రథోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా రథోత్సవం కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్మెన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. మంత్రాలయ పీఠాధిపతి స్వామి, వారి శేష వస్త్రంతో చైర్మెన్ కేశవ్‌ని, మున్సిపల్ కౌన్సిలర్లలను సత్కరించడం జరిగింది. అనంతరం మహా రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని మున్సిపల్ చైర్మెన్, మున్సిపల్ కౌన్సిలర్లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. పీఠాధిపతి మాట్లాడుతూ శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల జాతరకు వేలాది మంది భక్తులు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుండి వచ్చి స్వామిని దర్శించుకుని వారి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు గద్వాల్ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్ వారి వారి కుటుంబ సభ్యులకు ప్రజలందరికి అన్ని విధాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అష్ట ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు, సుఖసంతోషాలతో ప్రతి ఒక్కరు జీవించాలని ఆ స్వామి వారిని కోరుకుంటున్నట్లు ఆయన అన్నారు. చైర్మెన్ కేశవ్ మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీభూలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. గద్వాల జాతర సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు దర్శనం చేసుకోని క్షేమంగా వారి ప్రాంతాలకు చేరుకోవాలని, స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు గద్వాల ప్రాంతం ప్రజలు వ్యవసాయ, పాడి పరిశ్రమ, వ్యాపార, విద్యా. వైద్య అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టి.శ్రీను దౌలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి, యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు



ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బ్యాంక్ రంగాలను ప్రైవేటీకరించడం ద్వారా కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు లక్షల కోట్ల రూ॥ల ప్రయోజనం చేకూరుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఏఐసీసీ మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని ఎస్‌బీహెచ్ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాక ముందు అదాని, అంబానీలు వేల కోట్ల అప్పులు ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోడీ లాభాలలో ఉన్న సంస్థలను వారికి అప్పగించడం వల్ల నేడు వారు లక్షల కోట్ల ఆదాయన్ని కలిగి ఉన్నారన్నారు. పేద, మధ్య తరగతి వారు రుణాలు కోసం వెళ్తే అంక్షలు పెట్టే బ్యాంక్ అధికారులు లక్షల కోట్ల ప్రజాధానాన్ని ఎలాంటి పూచికత్తు లేకుండా అదాని అంబానీలకు కట్ట పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు అర్థం రవి, బాలగౌడ్, పాండు, కోటయ్య, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మయ్య, వెంకటయ్యగౌడ్, నిజామొద్దిన్, సురేంద్ర, సుల్తాన్, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



పార్క్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న నక్షత్ర పార్క్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్‌లో చేపడుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ఆశిత్‌కుమార్, మున్సిపల్ ఏఈ శివకృష్ణలను అడిగి తెలుసుకున్నారు. పార్క్‌లో ఎక్కువగా ఔషధ మొక్కలు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్క్ డెవలప్‌మెంట్ కన్సల్టెన్సీ పవన్, కాంట్రాక్టర్ వెంకటేశ్వర్‌రావు, నాయకులు తాహేర్ అలీ, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కొరకే ఎమ్మెల్యే ఆల ఆరాటం



ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన దృశ్యం

**మదనాపురం,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలనే ఆకాంక్షతో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆరాటపడుతున్నారని జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, ఎంపీటీసీ జన్ను పద్మావతమ్మ, మార్కెట్ చైర్మెన్ శ్రావణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి ఆల రఘుపతి రెడ్డి జ్ఞాపకర్థకంగా విద్యార్థుల కోసం రూపొందించిన ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్స్‌ని సోమవారం అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధతో చదువుకోని మంచి భవిష్యత్తును ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్ నారాయణ, ఎంపీటీసీ కురుమన్న, మండల కోఆప్షన్ సభ్యులు చాంద్ పాష, జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ హనుమాన్ రావ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, మార్కెట్ మాజీ చైర్మెన్ వెంకట్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ శంకర్ యాదవ్, ప్రధానోపాధ్యాయురాలు నిర్మలదేవి, ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల విద్యార్థులు

## హిందూ స్మశాన వాటిక చుట్టూ సర్వే చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

**మహ్మదాబాద్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఉన్న హిందూ స్మశానవాటిక చుట్టూ ఉన్నవారు కబ్జా చేసి ఫినిషింగ్ వేస్తున్నారని స్థానిక సర్పంచ్ నిర్లక్ష్యం వహిస్తున్నారని కాబట్టి ఎమ్ ఆర్ ఓ చొరవ తీసుకోని 541-542 సర్వే నెంబర్ లో ఉన్న స్మశాన వాటిక భూమిని సర్వే చేయించాలని సోమవారం ఎమ్మార్వో ఆంజనేయులు కు వినతిపత్రాన్ని బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మదాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు కురువ కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీను, బూత్ అధ్యక్షులు రవి, శేఖర్, సత్యం మాజీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, బేడీ గోపాల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

**కోయిల్‌కొండ,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అంకిల్లా లో సర్పంచ్ రజిత రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఒక్కరు కంటి చూపుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. గ్రామస్తులంతా కంటి వెలుగు కేంద్రానికి తరలి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని ఉచితంగా కళ్లద్దాలను తీసుకెళ్లాలని సర్పంచ్ ఈ సందర్భంగా గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు, కారోబార్ మల్లికార్జున్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన నిర్వహించి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాలన పవార్ అన్నారు. సోమవారం ఐడీఓసీ మందిరంలో విద్యాశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల డీఈఓ కార్యలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఉదయం 10గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు గ్రీవెన్స్ పని చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమాలపై సరైన పర్యవేక్షణ ఉండాలన్నారు. మార్చి 31 నాటికి మన ఊరు మన బడి కార్యక్రమం కింద 183 పాఠశాలలో చేపట్టిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఈఓ రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధాని వల్ల దేశ ప్రజల సంపదకి ప్రమాదం వచ్చింది



ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గద్వాల టౌన్,ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** అధాని వల్ల దేశ ప్రజల సంపదకి ప్రమాదం వచ్చిందని ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ధర్నా కార్యక్రమం పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యమ్రంలో అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతే 2020-23 వరకు ఆదాని సంపదలు 15 వంతుల సంపద పెరిగిందని అది అక్రమంగా అని ఇప్పుడు బయటకు వస్తున్న విషయాలను చూస్తూ దేశ ప్రజల సంపద ఆవిరైపోతుందని అన్నారు. సామాన్య ప్రజలకు రుణాలు ఇచ్చేటప్పుడు బ్యాంకులో ఎన్నో రకాల ఇబ్బందులకు గురి చేస్తారు కానీ ఇంత పెద్ద సంపద ఎస్‌బీఐ, ఎల్ఐసీ వారు ఎలాంటి హామీల వల్ల లక్షల కోట్ల రుణాలు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ దేశం నలుగురు చేతిలో నాశనమైతుందని మోదీ, అమిత్‌షా, వీళ్ల ఇద్దరికి ఆదానీ, అంబానీ సంపద మొత్తం దోచుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్, జిల్లా సేవాదళ్ ఛీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సమల్, జిల్లా అధికార ప్రతినిధి నందు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇలియాస్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ బంగ్లా షఠ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మజీద్, లక్ష్మణ్, అంబేద్కర్, జాంగీర్, రాము, మైను, అజయ్, బీసన్న, వీరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీంలపై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న షీ టీం బృందం

**తెలకపల్లి,ఫిబ్రవరి6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీసీహెచ్ రామేశ్వర్ పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీం బృందం ప్రభుత్వ కళాశాల, పాఠశాలల్లో తెలంగాణ మోడల్ స్కూల్ లలో రెసిడెన్షియల్ స్కూల్, కేజీబీవీ స్కూళ్లలో, విద్యార్థులకు ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, క్యూ ఆర్ కోడ్, షీ టీం లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి వేధింపులకైనా గురి అవుతున్న బాలికలు నిర్భయంగా ముందుకు రండి వేధింపులకైనా గురి అవుతున్న బాలికలైనా మహిళాలైన షీటీమ్స్ ను వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. మహిళలు, బాలికలు నిర్భయంగా ముందుకు రండి వేధింపుల నుండి బయటపడండి ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని షీ టీం వాట్సప్ నెంబర్ 8712657676 లేదా డయల్ 100కు డయల్ చేసి సహాయం పొందాలని అన్నారు. షీ టీం ఇంచార్జీ విజయలక్ష్మీ మాట్లాడుతూ అమ్మాయిలు స్కూల్లో సేఫ్‌గా ఉన్నప్పటికీ సెలవులప్పుడు ఊరికి వెళ్లిన క్రమంలో మగవారి ద్వారా వేధింపులకు గురి అయితే వెంటనే షీటీం నెంబర్ కు ఫోన్ చేసి మీ సమస్యను అధిగమించవచ్చునని అన్నారు. సమాజంలో అన్ని వయస్సుల బాలికలపై అగత్యాలు జరుగుతున్నాయని మీరంతా అప్రమత్తంగా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సాయిలత, ఉపాధ్యాయులు, షీటీం మెంబర్ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ఊశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానానికి వెండి బహుకరణ



**అచ్చంపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** శ్రీశైల ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కర్ణస్వామి కుమార్తె అల్లుడు జూలూరి శ్రీనివాసులు, సరిత, కుమార్తె రిషిక, సంతోష్‌కుమార్‌లు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్ ఆధ్వర్యంలో రూ.24.15లక్షలతో చేయించిన వెండి తొడుగు స్వామి విగ్రహాలను దేవతామూర్తులకు అలకరించారు. అనంతరం శ్రీనివాసులు దంపతులను ఆలయ అర్చకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### - టీపీసీసీ జనరల్ సెక్రెటరీ అనిరుధ్‌రెడ్డి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి6, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ అనిరుధ్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ మహిళలకు నిర్వహించచిన సెల్ఫీ విత్ రంగోలి కాంటెస్ట్ విజేతలను ప్రకటించారు. సోమవారం జడ్చర్ల మండల కేంద్రంలోని ఆల్మాస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బహుమతుల కార్యక్రమంలో విజేతలను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. డ్రాలో భాగంగా 50మంది మహిళలకు 1గ్రామ్ గోల్డ్ కాయిన్స్, 50 మహిళలకు 10గ్రామ్స్ సిల్వర్ కాయిన్స్ అందజేశారు. కార్యక్రమానికి అతిలుగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంత హాజరయ్యారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రారంభం



లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** విచారణ ఎదుర్కొంటూ జైలులో మగ్గుతున్న ఖైదీలు, తాము క్రిమినల్ లాయర్‌ను పెట్టుకోలేని స్థితిలో ఉన్న ఖైదీలు న్యాయం పొందేందుకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ నవీన్ రావుతో కలిసి హైకోర్టు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో ఎంపిక చేసిన 16 జిల్లాల్లో ఒకేసారి ప్రారంభోత్సవం చేశారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద నాగర్‌కర్నూల్ జిల్లాలో సైతం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు లీగల్ సర్వీసెస్ ద్వారా ఉచిత న్యాయం చేసేందుకు జాతీయ న్యాయ సేవా సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి న్యాయ సేవాధికార సంస్థలు పనిచేస్తున్నప్పటికి క్రిమినల్ కేసుల విషయంలో పేదలకు సత్వర న్యాయం జరగడం లేదనే తలంపుతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1987 యాక్ట్ ప్రకారం జస్టిస్ వెంకటాచలయ్య కృషి మేరకు అట్టడుగు వర్గాలకు సైతం న్యాయం దక్కాలనే ఉద్దేశంతో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌కు పునాది వేసినప్పటికి చీఫ్ జస్టిస్ యూ.యూ లలిత్ ప్రోద్బలంతో ఇప్పుడు రాష్ట్రాల్లోని జిల్లా కోర్టుల్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నేరారోపణతో జైల్లో మగ్గుతూ కనీసం న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేని నిరుపేదలకు లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ చాలా ఉపయోకరంగా ఉంటుందని రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యనిర్వాహఖ అధ్యక్షులు జస్టిస్ నవీన్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ కోర్టు జడ్జి జస్టిస్ రాజేష్‌బాబు, రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జీ కుమారస్వామి, నాగర్‌కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గుప్త, జిల్లా ఫోక్సో న్యాయమూర్తి జస్టిస్ స్వరూప్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ ప్రధాన లీగల్ హెయిర్ కౌన్సిల్ మధుసూదన్‌రావు, బార్ కౌన్సిల్ మెంబర్లు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉంది

### -నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని నాగంకర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ ఊవు సోమవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2.90.396 కోట్ల బడ్జెట్ ప్రజలందరి ఆశలు, ఆశయాలను పూర్తి స్థాయిలో నేరవేర్చేదిగా ఉందని వ్యాఖ్యానించారు. సీఎం కేసీఆర్ సూచిస్తున్న సుపరిపాలనకు నిదర్శనం ఈ బడ్జెట్ ఒక ఉదాహరణగా నిలుస్తుందన్నారు. శాంతి భద్రతలు సజావుగా ఉండటం, సుస్థిర రాజకీయ పాలన వ్యవస్థ కొనసాగుతుండటంతో దేశ విదేశాల నుంచి తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయని చెప్పారు. కేసీఆర్ ఆలోచనలు, దురదృష్టి, ప్రక్కా ప్రణాళికలు, అకుంఠిత దీక్ష దక్షతలతో తెలంగాణలో జల విద్యుత్, హరిత, శ్వేత, నీలి గులాభి, ఐటీ ఫార్మా, మెడికల్ టూరిజం, పారిశ్రామిక విప్లవాలు వచ్చాయని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు అన్నారు. బడ్జెట్ రైతన్నలు, నేతన్నలు, గీతన్నలు, విద్యార్థులు, యువత, మహిళలు, దివ్యాంగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని ఎంపీ సూచించారు.

## యువత వ్యవసాయంలోకి రావాలి

### - ఉమ్మడి జిల్లా యువజన అధికారి కోటానాయక్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రు యువ కేంద్రం, మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని సావి త్రి బాయి ఒకేషనల్ కళాశాల ఆవరణలో 100 మంది నిరుద్యోగ యువతకు సేంద్రీయ వ్యవసాయ, వర్మీ కంపోస్ట్, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా యువజన అధికారి కోటానాయక్ హాజరై మాట్లాడుతూ యువత వ్యవసాయంలోకి రావాలని, అప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతోందని, రాబోయే సమాజంలో వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, కేంద్రం సేంద్రీయ వ్యవసాయంపై అనేకాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని సూచించారు. సేంద్రీయ రైతుఅవార్డు గ్రహీత రమణారెడ్డిని, కోటానాయక్‌లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మండల సేంద్రీయ రైతులు లక్ష్మీనారాయణ, శ్యాంసుందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ తదితరులు ఉన్నారు.